ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 | 5 | కర్నూలు

బైక్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

# టిడిపిలో అసంతృప్తి సెగలు

## - రెబల్‌గా పోటీకి సిద్ధమవుతున్న సుబ్బారెడ్డి - మనస్తాపంతో ప్రభాకర్ ఆత్మహత్యాయత్నం

ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపిలో అసంతృప్తి సెగలు భగ్గుమంటున్నాయి. రెబల్‌గా పోటీ చేసేందుకు టిడిపి డోన్ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి సిద్ధమవుతుండగా కోడుమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆకెపోగు ప్రభాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఒక్కొక్కటిగా టిడిపిలో అసంతృప్తులు బయటపడుతున్నాయి...

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఆళ్లగడ్డ టికెట్‌ను భూమా అఖిలప్రియకు, శ్రీశైలం టికెట్‌ను బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, కర్నూలు టికెట్‌ను టిజి.భరత్‌కు, పాణ్యం టికెట్‌ను గౌరు చరితారెడ్డికి, నంద్యాల టికెట్‌ను ఎన్ఎమ్‌డి.ఫరూక్‌కు కేటాయించారు. బనగానపల్లె టికెట్‌ను బీసీ.జనార్ధన్ రెడ్డికి, డోన్ టికెట్‌ను కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డికి, పత్తికొండ టికెట్‌ను కెఇ.శ్యాంబాబుకు, కోడుమూరు టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. ఆళ్లగడ్డ, శ్రీశైలం, కర్నూలు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, పత్తికొండ టికెట్లను ఆయా నియోజకవర్గాల టిడిపి సమన్వయకర్తలకే కేటాయించారు. డోన్‌లో గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్యాపిలి మండలం జలదుర్గం బాదుడే బాదుడు సభలో ధర్మవరం సుబ్బారెడ్డిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించారు. ఆయనను గెలిపించాలని కోరారు. గత కొంత కాలంగా డోన్ నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించిన ధర్మవరం సుబ్బారెడ్డి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మూడు సంవత్సరాల క్రితమే టిడిపి అధినేత డోన్ అభ్యర్థిగా ధర్మారం సుబ్బారెడ్డి పేరును వేల మంది సమక్షంలో స్వయంగా ప్రకటించి నేడు మాట తప్పడంపై టిడిపి క్యాడర్ మండిపడుతోంది. మూడు సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడితే కూడా తమకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ సుబ్బారెడ్డి వర్గం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది. చంద్రబాబు నిర్ణయంపై స్పందించిన ధర్మారం సుబ్బారెడ్డి కార్యకర్తల అభీష్టం మేరకే తన భవిష్యత్ కార్యచరణ ఉంటుందంటూ ప్రకటించారు. అయితే మెజార్టీ కార్యకర్తలు స్వతంత్రంగానే బరిలో దిగి పోటీ చేయాలని ధర్మారం సుబ్బారెడ్డి పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికలకు అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్న సుబ్బారెడ్డి రెబల్ అభ్యర్థిగా బరిలో దిగి తన సత్తా చాటుకోవాలని సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మార్చి 1న నిర్వహించనున్న కార్యకర్తల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించనున్నట్లు ధర్మవరం సుబ్బారెడ్డి ప్రకటించారు. మరో వైపు కోడుమూరు టిడిపిలోనూ అసంతృప్తి సెగలు రగులుకున్నాయి. కోడుమూరు టిడిపి టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించడంతో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ ఆకెపోగు ప్రభాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కర్నూలులోని తన నివాసంలో ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్‌లోని తన అల్లుడి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన తనకు కాదని, కొత్తగా వచ్చిన వారికి టికెట్ కేటాయించడంతో ఆయన మనస్థాపానికి గురై ఆత్మహత్యకు యత్నించారు. ఆయన అనుచరుల్లోనూ తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది. తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఎమ్మిగనూరులో టిడిపిలో మంట రగులుతోంది. కర్నూలులో ఆదివారం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కుర్చీలు పైకి ఎత్తి నిరసన తెలిపారు. ఎమ్మిగనూరు టికెట్‌ను బివి.జయనాగేశ్వరెడ్డికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇతరులకు కేటాయిస్తే ఊరుకునేది లేదని చెబుతున్నారు.

# రైతు ఉద్యమాన్ని అణచివేయడం తగదు

## - ఎపి రైతు సంఘం ఆందోళన
## - రైతులకు సంఘీభావంగా బైక్ ర్యాలీ

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలో జరుగుతున్న రైతుల ఉద్యమానికి సంఘీభావంగా కర్నూలు పట్టణంలో కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేపట్టిందన్నారు. కేంద్ర బలగాలను ఉపయోగించి రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి కాల్పులు జరపడం ద్వారా ఐదుగురు రైతులు చనిపోయారన్నారు. అధికార బిజెపి ప్రభుత్వం మన భారతదేశంలో రైతులను రైతుల లాగా చూడకుండా ప్రత్యర్థులుగా భావించి యుద్ధ భయానకాన్ని సృష్టించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి రైతులే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇప్పటికైనా రైతులను, రైతు సంఘాల నాయకులను శాంతియుత వాతావరణంలో చర్చలకు ఆహ్వానించాలని తెలిపారు. రైతుల డిమాండ్లు పరిష్కరించాలని విన్నవించారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, రైతులందరికీ రూ.2 లక్షల రూపాయల వరకు రుణాలు మాఫీ చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలన్నారు. 2022 విద్యుత్తు రంగా ప్రైవేటీకరణ బిల్లును రద్దు చేయాలని, ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని, రైతుల విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడం మానుకోవాలన్నారు. ఎఐటియుసి, సిఐటియు, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మునెప్ప, అంజిబాబు పంపన్న గౌడ్, నరసింహులు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, నాగన్న, సురేంద్ర యాదవ్, శ్రీనివాసరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1 వరకు అక్షరాస్యత వారోత్సవాలు

## - డిఆర్ఓ మధుసూదన రావు

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.మధుసూదన్ రావు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించే 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు.. 2024' వాల్ పోస్టర్ లను జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు ఆవిష్కరించారు. 28న మున్సిపల్ హై స్కూల్, ఎమ్మిగనూరులో స్కూలు విద్యార్థులకు క్విజ్ ఈవెంట్ ను, 29వ తేదీన కెవిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (మహిళలు) వారికి క్రాస్వర్డ్ ఈవెంట్ ఆర్థిక అక్షరాస్యత మీద నిర్వహిస్తున్నామన్నారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు మంచి ప్రైజ్ మనీ అందిస్తామన్నారు. మార్చి 1వ తేదీన ఆదోని మున్సిపల్ హైస్కూల్లో, మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పిస్తూ ఉదయం ఎనిమిది గంటలకు వాకతాన్ నిర్వహిస్తామన్నారు.

# ముజఫర్‌నగర్‌లో అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

## - మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట సిపిఎం ధర్నా

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

ముజఫర్‌నగర్‌లో అక్రమంగా ప్రభుత్వ రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ప్రజలకు ఇబ్బందికరంగా అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కర్నూలు నగరపాలక సంస్థ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.నిర్మల, సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్. హుస్సేన్ బాష మాట్లాడారు. కమ్యూనిటీ హాల్ పక్కన రామన్న అనే వ్యక్తి ఇంటి స్థలాన్ని కొని పక్కన ఉన్న పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాన్ని చేపడుతున్నారన్నారు. గత సంవత్సర కాలంగా ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపమని కోరినా పట్టించుకోలేదన్నారు. ఇక్కడ హైస్కూల్ ఎలిమెంటరీ స్కూల్లో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అంగన్వాడి సెంటర్లు పిల్లలు ఉపాధ్యాయులు వస్తూ పోతూ ఉంటారని, ఈ ఇంటి నిర్మాణం చేపడం వల్ల వచ్చిపోయే వారికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కమ్యూనిటీ హాల్లో పెళ్లిళ్ల శుభకార్యాలు జరిగిన సందర్భంగా చిన్నచిన్న స్థలాలలో పార్కింగ్ స్థలాలుగా ఉపయోగించు కుంటూ ప్రజలకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ప్రజలు కలిసి ఇక్కడ వాకిలి ఏర్పాటు చేయవద్దని అతనికి చెప్పినా ఏ మాత్రం పట్టించుకోకుండా పాణ్యం ఎమ్మెల్యే అండతో నిర్మాణం చేపడుతుంటే ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్‌కు అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇంటి నిర్మాణాన్ని ఆపమని కమిషనర్ నోటీసు ఇచ్చినా యజమాని రామన్న ఎమాత్రం లెక్క చేయకుండా ఎమ్మెల్యే ఒత్తిడి ద్వారా మళ్ళీ నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని , కమిషనర్ తక్షణమే అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని ఆపి ప్రజలకు, స్కూల్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. అనంతరం కమిషనర్ భార్గవ తేజకు వినతిపత్రం సమర్పించారు. ముజఫర్ నగర్ కార్యదర్శి ఎంసి. ఆనంద్, ఐద్వా నాయకురాలు ఎస్. ఓబులమ్మ, కె.దానమ్మ, శారదమ్మ, ఈశ్వరమ్మ, సాలమ్మ, రాజు ,లక్ష్మన్న, షరీఫ్ ,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

# ట్రాఫిక్ సిగ్నల్స్, సెన్సార్ కెమెరాలను రద్దుచేయాలి

## - పట్టణ పౌర సంక్షేమ సంఘం

**ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్**

నగరంలో ఆశాస్త్రీయంగా అవసరానికి మించి ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సెన్సార్ కెమెరాలు వాటి ద్వారా పడ్డ జరిమానాలను రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం సోమవారం జిల్లా రెవిన్యూ శాఖ అధికారి దృష్టికి తెచ్చింది. పిపిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు కె మధుసూదన్, కె శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించకుండా అవసరానికి మించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయి మహిళలు వృద్ధులు ప్రతిరోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవగాహన కలిపించకుండా ఏర్పాటుచేసిన సెన్సార్ సిసి కెమెరాల వల్ల గందరగోళం ఏర్పడి గత ఏడు నెలల కాలంలో లక్షసార్లకు పైగా నగరంలోని వివిధ రకాల వాహనాలపై జరిమానాలు పడ్డాయన్నారు. ఎన్ని సార్లు ఆందోళనలు చేసినా ఏ అధికారి కూడా స్పందించడం లేదని డిఆర్ఓ దష్టికి తెచ్చారు. వెంటనే తమరు జోక్యం చేసుకొని ఆశాస్త్రీయంగా అవసరానికి మించి ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సెన్సార్ కెమెరాలు వాటి ద్వారా పడ్డ జరిమాణాలు రద్దు చేయాలని కోరారు. వెంటనే డిఆర్ఓ జోక్యం చేసుకుని జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం జరిగే జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధిబృందానికి ఆయన తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు పుల్లారెడ్డి , తదితరులు

# పంచాయతీ సెక్రెటరీపై ఆర్‌డిఒకు ఫిర్యాదు

**ప్రజాశక్తి-పత్తికొండ** : పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో సర్వేనెంబర్ 625లో ఇంటి నెంబర్ 1-1 కు సంబంధించిన సెంటు స్థలాన్ని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ హోసూరు పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని సోమవారం పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మికి స్పందనంలో వికలాంగురాలు రంగమ్మ ఫిర్యాదు చేశారు. రంగమ్మ మాట్లాడుతూ తన తండ్రి చిన్న రామన్నకు సంబంధించిన సెంట్ స్థలం ఇవ్వాలని అన్నదమ్ములతో పోరాటం చేస్తూ ఉన్నాను. ఆ స్థలంలో పెద్ద మునేప్పకు ఇతరులు కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని 2023 ఆగస్టు 31న పంచాయతీ సెక్రెటరీ మునిస్వామికి వినతి పత్రం ఇచ్చినా పట్టించు కోలేదన్నారు. కక్షపూరితంగా పెద్ద మునెప్పకు స్థలం రాసిచ్చారని తెలిపారు. నాకు ఏమైనా నష్టం కలిగినచో పంచాయతీ సెక్రెటరీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసింది.



విజేతలకు జ్ఞాపికలను, బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

# హోరా హోరీగా వాలీబాల్ ఫైనల్ పోరు

**ప్రజాశక్తి-కోడుమూరు**

చౌడేశ్వరి దేవి తిరుణాల సందర్భంగా కోడుమూరు జివిఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో హోరా హోరీగా సాగిన ఫైనల్ పోరాటంలో ఇ. తాండ్రపాడు జట్టు మొదటి బహుమతి విజేత గెలుపొందింది. మొదటి బహుమతి రూ.20,000 నగదును, మెమంటోను దాతల తరపున హెడమాస్టర్, టి. బాషా , ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు, ఇంతియాజ్ బాషా, టీమ్ కెప్టెన్‌కు శాలువా కప్పి అందజేశారు. రెండవ బహుమతిని, పూర్వ విద్యార్థులు, ఎన్.నాగేశ్వరరావు, శంకరరెడ్డి రూ.10,000 నగదుబాహుమతి మెమంటో, శాలువాలలతో సత్కరించి కోడుమూరు జట్టుకు అందజేశారు. మూడవ బహుమతిని, దాతల తరపున ఎస్‌జి. శ్రీకాంత్ రూ.5000 నగదు బహుమతి, మెమంటో, శాలువాతో సత్కరించి బనగానపల్లి జట్టుకు అందజేశారు. ఫైనల్ పోటీల క్రీడాకారులను ఎస్ఐ, బాలనరసింహులు పరిచయం చేసుకుని అభినందించారు. పోటీలను నిర్వహించిన పిఇటి సురేంద్రనాయుడును దాతలు హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు శాలువాకప్పి సత్కరించి అభినందించారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పనులు ప్రారంభం

**ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్**

దేశవ్యాప్తంగా రూ.41,000 కోట్ల విలువ గల 2000 రైల్వే మౌళిక సౌకర్యాల కల్పన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు. రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన దిశగా ఆయన అమృత్ భారత్ స్టేషన్ పథక కింద 553 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే పబ్లిక్ రిలేషన్స్ అధికారి సిహెచ్ రాఖేష్ పత్రికా ప్రకటనలో వివరాలు వెల్లడించారు. కర్నూలు రైల్వే స్టేషన్‌కు సంబంధించి జిల్లాలో కట్టమంచి రామలింగా రెడ్డి హై స్కూల్ సమీపంలో లెవెల్ క్రాసింగ్ గేట్ నెం. 137 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి, ఉలింద కొండ గ్రామ సమీపంలో లెవెల్ క్రాసింగ్ గేట్ నెం. 147 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా పని ముగించబడిన రోడ్ అండర్ బ్రిడ్జి లను పారంభించారు. మల్లేపల్లి గ్రామం, అల్లుగుండు వద్ద లెవెల్ క్రాసింగ్ గేట్ నెం.150, గోవర్ధనగిరి గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్ గేట్ 156, సూదేపల్లి లెవెల్ క్రాసింగ్ గేట్ 158 వద్ద నిర్మాణం పూర్తి అయిన రోడ్ అండర్ బ్రిడ్జి లను ప్రధాన మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులతో పాటు బిజెపి నాయకులు రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు. దూపాడు రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దిన్నే దేవరపాడు సర్పంచి మాధవస్వామి, ఎంపిటిసిలు మద్దిలేటి, రామనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపిపి వెంకటేశ్వరమ్మ, దూపాడు స్టేషన్ సూపరింటెండెంట్ కెవై.సంజన్న, కర్నూలు రైల్వే స్టేషన్ సిసిసిఅక్బర్ బాష, ఎస్ఎస్ఇ రమణ, ఎంఎన్ఎస్ రాజు, హైదరాబాద్ డివిజన్ నుంచి వెంకయ్య , దూపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న రైల్వే అధికారులు , బిజెపి నాయకులు

# నేటి నుండి టెట్ పరీక్ష ప్రారంభం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పరీక్ష మంగళవారం నుండి ప్రారంభం కానుంది. కర్నూలు జిల్లాలో ఏడు కేంద్రాలతో పాటు హైదరాబాదులో ఒక కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు దాదాపుగా 28,243 మంది అభ్యర్థులు హాజరు కారున్నారు. పరీక్షలు మార్చి ఆరవ తేదీ వరకు నిర్వహించనున్నారు.ఈ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. శామ్యూల్ వెల్లడించారు.

# మార్చి 3న పల్స్‌పోలియో

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :** మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0-5 సం.ల చిన్నారులకు పల్స్ పోలియో టీకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కె.మధుసూదన్ రావు తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం డిఆర్ఒఅధ్యక్షతన సోమవారం నిర్వహించారు. దాదాపు 2011 నుండి జిల్లాలో పల్స్ పోలియో కేసులు నమోదు కాలేదని, ఇదే స్ఫూర్తితో వైద్య సిబ్బంది చిన్నారులకు పల్స్ పోలియో టీకాలు అందజేయాలన్నారు. అనివార్య కారణాల వల్ల 3న పల్స్ పోలియో టీకాలు వేసుకోలేని చిన్నారుల కోసం అశా, ఎఎన్ఎం సిబ్బంది ద్వారా మార్చి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో టీకాలు అందజేస్తారన్నారు. డిఎంహెచ్ఒ రామ గిడ్డియ్య, డిఐఒ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ బయలు దేరిన సగరులు

## 29 న ఢిల్లీ రాంలీలా మైదానంలో బహిరంగ సభ

**ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్ :** సగరులకు రాజకీయ ప్రాముఖ్యత కల్పించాలని కోరుతూ ఈ ఈనెల 29న ఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న భారత భగీరథ జన కల్యాణ యాత్రలో భాగంగా జరిగే భారీ బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుండి కర్నూలు జిల్లా భగీరథ ఉప్పర,సగర సంఘం ఆధ్వర్యంలో సోమవారం సగరులు బయలుదేరి వెళ్లారు. కర్నూలు జిల్లా భగీరథ, ఉప్పర, సగర సంఘం జిల్లా అధ్యక్షులు బి.సత్యన్న మాట్లాడారు. దేశమంతా సగరులను ఒకే పేరుతో పిలవాలని, సగరులను కూడా రాజకీయంగా గుర్తించాలని కోరారు. దేశంలో సగరులు 20 నుండి 25 కోట్ల మంది దాకా ఉన్నారని,ఎక్కడా రాజకీయ ప్రాతినిధ్యం లేదని, అరిచే వాడిది, కర్ర ఉన్నవాడిదే పెత్తనం అన్నట్లుగా ఉందన్నారు. భారతదేశం నలుమూలల నుండి ఈనెల 29న లక్షలాది మంది సగరులు హాజరయ్యే ఢిల్లీ రాంలీలా మైదానం సభలో హక్కుల కోసం నినదిస్తామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సగరులు ఉన్నా రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, ఓట్లు వేయడానికి తప్ప రాజకీయాలకు పనికిరామా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి దాదాపు 100 మంది ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి యుకె.వీరేంద్ర, నాయకులు ఎపి వీరన్న, రామచంద్ర, ఎమ్మిగనూరు సగర సంఘం ప్రెసిడెంట్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యుకె.రాజు, మాజీ అధ్యక్షులు డి. రాముడు ఉన్నారు

ఢిల్లీకి బయలు దేరిన సగరులను ఉద్దేశించి మాట్లాడుతున్న సత్యన్న

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి జి.కృష్ణకాంత్

# చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్‌పి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 67 ఫిర్యాదులు వచ్చాయి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్‌పి హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ నాగరాజు , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

# 29న తిమ్మప్ప స్వామి రథోత్సవం

**ప్రజాశక్తి-మద్దికేర**

మండల పరిధిలోని యడవలి గ్రామంలో ఈనెల 29న శ్రీ తిమ్మప్ప స్వామి ఎనిమిదవ రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సోమవారం గ్రామ పెద్దలు విలేకరులకు తెలిపారు. 29వ తేదీన తిమ్మప్పస్వామికి ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం స్వామివారిని రథోత్సవంపై కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున భజన, బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా పాల్గొనేలా భజన పోటీలు, బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. భజన, బండలాగుడు, పోటీల్లో పాల్గొనే వారు రూ.400 రుసుము చెల్లించి పాల్గొనాలన్నారు.

భజన పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు ఇస్తామన్నారు.బండలాగుడు పోటీలు మార్చి1 8:45 గంటలకు ప్రారంభిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మార్చి 1న ఉదయం యడవలి గ్రామానికి చేరుకోవాలన్నారు. బండలాగుడు పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండో బహుమతి రూ.35 వేలు, మూడో బహుమతి రూ.30 వేలు ఇస్తామన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తత అవసరం

**- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

**ప్రజాశక్తి - ఆదోని**

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఎప్పుడు వచ్చినా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి టీమ్‌లు శిక్షణ పూర్తి చేసుకొని ఎన్నికలకు సంసిద్ధం కావాలని సూచించారు. మార్చి 1లోపు సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు వాహనాలకు సంబంధించిన ప్రక్రియ నివేదికలు పూర్తి చేయాలని ఆర్‌టిఒ నాగేంద్ర, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీని ఆదేశించారు. కార్యాలయపు పరిపాలన అధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌పిఒ శ్రీనివాస రాజు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజినీర్ రవికుమార్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిఎల్‌పిఒ శ్రీనివాసులు, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఆర్‌టిఒ నాగేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణ పనులకు
## రూ.1.25 కోట్లతో ప్రతిపాదనలు

**- డిఇఇ మల్లికార్జునయ్య**

ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న డిఇఇ మల్లికార్జునయ్య

**ప్రజాశక్తి - హోళగుంద**

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులకు రూ.1.25 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లికార్జునయ్య తెలిపారు. సోమవారం స్థానిక కడ్లేమాగి క్యాంపు దగ్గర నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకును ఆయన పరిశీలించారు. గత మూడు నెలల క్రితం ఎస్ఎస్ ట్యాంకుకు పగుళ్లు ఏర్పడడంతో మండల ప్రజల తాగునీటి అవసరాలు గుర్తించి అత్యవసరంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఎస్-ఎస్ ట్యాంకుకు పగుళ్ల సమస్య తలెత్తకుండా శాశ్వత నిర్మాణ పనులు చేపట్టడానికి రూ.1.25 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. నిధులు మంజూరైన వెంటనే గుత్తేదారుల ద్వారా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టి మండల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. మిగిలిన నిధులతో ఎస్ఎష్ ట్యాంకు భద్రత దృష్ట్యా అవసరమైన పనులు కూడా చేపడతామని తెలిపారు. ప్రస్తుతం తాగునీటి కోసం తుంగభద్ర డ్యాం నుంచి ఎల్ఎల్‌సికి నీటిని విడుదల చేయడంతో నీరు స్టోరేజ్ చేయడానికి సమస్యలుంటే గుర్తించి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. వేసవిలో మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యుఎస్ శాఖపై ఉందని గుర్తు చేశారు. సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎఇ రామ్‌లీలాను ఆదేశించారు. అనంతరం కర్నూలు క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివకుమార్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, మోటార్ పనులను పరిశీలించారు. పర్యవేక్షకులు సుంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను పూర్తి చేద్దాం

**- డాక్టర్లు పార్వతమ్మ, అఫ్రోజ్ జహాన్**

**ప్రజాశక్తి - చిప్పగిరి**

మండలంలో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో పూర్తి చేద్దామని ప్రభుత్వాస్పత్రి డాక్టర్లు పార్వతమ్మ, అఫ్రోజ్ జహాన్, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ప్రభుత్వాస్పత్రి కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సామాజిక ఆరోగ్య అధికారులకు, మహిళ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ సిబ్బందికి ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్చి 3న నిర్ణయించిన కేంద్రాల్లో పూర్తి చేసి మార్చి 4, 5న ఇంటింటికీ వెళ్లి విచారించి బిడ్డలకు పోలియో చుక్కలను వేయాలన్నారు. మండలంలో వందశాతం పూర్తి చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిహెచ్ఎన్ విమలాదేవి, సూపర్‌వైజర్లు రామ్మోహన్, పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు

# రైతుల డిమాండ్లను నెరవేర్చాలి

**- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు**

ఆదోనిలో మాట్లాడుతున్న వెంకటేశులు

ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆస్పరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి - ఆదోని**

డబ్ల్యుటిఒ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న డిమాండ్ చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో కిసాన్ మోర్చా శంబు బార్డర్ దగ్గర రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సోమవారం ఆదోని పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రధాన రోడ్డు గూండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల పంట రుణాలన్నీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమంలో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, 2022వ సంవత్సరం విద్యుత్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్లనే వ్యవసాయం కుంటుపడే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. రైతుల డిమాండ్లను నెరవేర్చాలని, లేకపోతే రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, సిఐటయు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, మండల కార్యదర్శి గోపాల్, తిప్పన్న, వీరారెడ్డి, డివైఎఫ్ఐ అధ్యక్షులు వీరేష్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, రైతుసంఘం మండల అధ్యక్షులు అయ్యప్ప, నాయకులు బాష, తిక్కప్ప, హనుమంతు రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** కార్మిక, రైతు సంఘాలు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఐకెఎస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస టాకీస్ దగ్గర ప్రారంభించి మార్కెట్ యార్డు, ఎంజి పెట్రోల్ బంక్ సర్కిల్, పెద్ద పార్కు రోడ్, గాంధీ నగర్, శివ సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్, పోలీసు స్టేషన్ మీదుగా అంబేద్కర్, గాంధీ సర్కిల్, షరాఫ్ బజార్, తేరు బజార్, సోమేశ్వర టాకీస్, ట్యాంక్ బండ్ రోడ్డు, తహశీల్దార్ కార్యాలయం, సోమప్ప సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్‌లో మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. అనంతరం సోమప్ప సర్కిల్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, ఎఐటియుసి నాయకులు తిమ్మ గురుడు, రైతు సంఘం నాయకులు రంగన్న, ఐఎఫ్‌టియు నాయకులు ప్రసాద్ మాట్లాడారు. **ఆస్పరి** బస్టాండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాలకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు ఈరన్న, నవీన్, ఆటో యూనియన్ నాయకులు బలరాం, రైతుసంఘం, వ్యకాస నాయకులు రంగన్న, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, కృష్ణ పాల్గొన్నారు. **దేవనకొండలో** వామపక్ష రైతుసంఘం, వ్యకాస ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన రాస్తారోకో చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, వ్యకాస మండల అధ్యక్షులు కృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బడే సాహెబ్, రైతు సంఘాల నాయకులు శేఖర్, నరసింహులు, హనుమంతు, మహేష్, వీరాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మధు, భాస్కర్, రామాంజి, రవి, కార్మిక సంఘాల నాయకులు బడే సాహెబ్, రంగడు, రాయుడు, బండ్లయ్య, రాముడు, రంగస్వామి, రంగన్న, రవిబాబు పాల్గొన్నారు. **హోళగుందలో** వాల్మీకి సర్కిల్ నుంచి బస్టాండ్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. నాయకులు తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, కాంగ్రెస్ నాయకులు హామన్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు మోద్దీన్, షాబీర్, హుస్సేన్ బాష, పి.రాజా బాబా, మస్తాన్‌వలీ, మల్లయ్య పాల్గొన్నారు.

దేవనకొండలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

# దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

**ప్రజాశక్తి - ఆదోని**

భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆకాంక్షించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా డీఎస్పీ శివ నారాయణ స్వామి, మున్సిపల్ ఛైర్మన్ శాంత హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ మాధ్యమంగా ప్రారంభించారని తెలిపారు. దేశాభివృద్ధిలో ప్రయాణ మార్గాలు, సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రైల్వే స్టేషన్లను ఆధునీకరించి ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాభివృద్ధిలో రైల్వే శాఖ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.

ఆదోనిలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు, నాయకులు

అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, ఉపేంద్ర కుమార్, మలేకర్ శ్రీనివాసులు, రైల్వే స్టేషన్ సభ్యులు విజయ్ కృష్ణ, దత్త, రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, రైల్వే అధికారులు, విద్యార్థులు ఉన్నారు.

**మంత్రాలయం :** అమృత భారత స్టేషన్ పథకంలో భాగంగా ఎంపికైన మంత్రాలయం రోడ్డు (తుంగభద్ర) రైల్వే స్టేషన్ ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3.58 కోట్లు మంజూరయినట్లు రైల్వే శాఖ ఎడిఎస్‌టి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మంత్రాలయం రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రాలయం రోడ్డు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రాకపోకలతో రద్దీ పెరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైలు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం, ప్రాంగణం, ట్రాఫిక్ వినతులు, వెయిటింగ్ గదులు, ప్రయాణికులకు అనుకూలంగా ఉండే సమాచార సూచికలు, విశాలమైన ప్రాంగణంలో చక్కగా వెలుతురు వచ్చేలా విధంగా పార్కు సదుపాయంతో రూపాంతరం చెందుతుందని తెలిపారు. తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా వారికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా వైసిపి కోసిగి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, స్టేషన్ మాస్టర్ వాస్మిక్, పివై.అక్షయ్ కుమార్, సిఐ ఎరిషావలి, మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సాజిద్, ఆదోని టిఐ సునీల్ కుమార్, సిబిఎస్ఆర్ కాశీనాథ్, సూపరింటెండెంట్ సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

మంత్రాలయంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదోని క్రీడాకారుడు

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోని అరుణ్ జ్యోతి నగర్ కాలనీ ఫిలిప్స్ కబడ్డీ టీం క్రీడాకారుడు బి.అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అమర్ ప్రకాష్, రామాంజి, జయరాం, గోపి, నాగరాజు, రవి, గోవింద రాజు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కర్నూలులో జరిగిన ఎంపిక పోటీల్లో అరుణ్ కుమార్ ప్రతిభ కనబరిచారని తెలిపారు. 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మార్చి 8 నుంచి 10 వరకు నెల్లూరు జిల్లా కొవ్వూరులో జరుగుతాయన్నారు. అరుణ్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూ ఎంపికకు కృషి చేసిన జిల్లా సెక్రటరీ సుభకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## రాజకీయ కుట్రలో భాగంగానే బీసీ టికెట్ నినాదం

**- సభ్యత్వం లేని వారికి టికెట్టా..? - తాలూకాలో బీసీలకు న్యాయం చేసిన వ్యక్తి బీవీ**
**- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, టిడిపి యువ నాయకులు గురురాజ్ దేశాయి**

**ప్రజాశక్తి - నందవరం**

రాజకీయ కుట్రలో భాగంగానే బీసీలకు టికెట్ అనే నినాదం తెరపైకి తెచ్చారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, టిడిపి యువ నాయకులు గురురాజ్ దేశాయి తెలిపారు. సోమవారం నందవరం టిడిపి కార్యాలయంలో బీవీకి మద్దతుగా బీసీ నినాదం బీసీలంతా ఏకం కావాలని నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 50 రోజులు జైలులో ఉంటే బీవీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు టికెట్ ఆశించే నాయకులు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం టిడిపినే అని తెలిపారు. నియోజకవర్గంలో బీవీ.మోహన్ రెడ్డి కుటుంబం బీసీలకు సముచిత స్థానం కల్పించిందని చెప్పారు. తాలూకా స్థాయిలో బీవీ బీసీలను పదవులు కట్టబెట్టి బీసీల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. బీసీలకు న్యాయం చేసిన బీవీని కాదని, మరో వ్యక్తికి అధిష్టానం టికెట్ ఇస్తామంటే అది పెద్ద తప్పిదమవుతుందని అన్నారు. ఎమ్మిగనూరు టికెట్ బీవీకి ఇస్తేనే గెలుస్తారని, లేదంటే డిపాజిట్లు కూడా రాని పరిస్థితి ఉంటుందని తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు మద్దతు తెలిపిన మొట్టమొదటిగా మద్దతిచ్చిన వ్యక్తి బీవీనే అని తెలిపారు. బీసీల కోసం కృషి చేసిన బీవీ.జయనాగేశ్వర రెడ్డికి రెండో విడతలో టికెట్ వస్తుందని, నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని చెప్పారు. మండల కన్వీనర్ చిన్న రాముడు, టిడిపి సీనియర్ నాయకులు ఖాసీంవలీ, గోపాల్, గోపాల్ రెడ్డి, బాలరాజు, షరీఫ్, రెహమాన్, మిట్టా సోమాపురం వీరేష్, ఐటిడిపి వీరేష్, వడ్డే గోపాల్, తిమ్మప్ప, శివ పాల్గొన్నారు.

బీవీకి టికెట్ రావాలని సంఘీభావం తెలుపుతున్న నాయకులు

## రాజకీయాలతో సంబంధం లేకుండా
# ముస్లిం మహా గర్జన

**- చట్టసభల్లో ముస్లింల స్థానం కోసమే పోరాటం**
**- ఎంఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా**

**ప్రజాశక్తి - ఆదోని**

రాజకీయ పార్టీలతోను, రాజకీయ నాయకులతోను ఎలాంటి సంబంధమూ లేకుండా ముస్లిం మహా గర్జన నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలిపారు. కేవలం ముస్లిం హక్కుల సాధనకు, వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు ఈనెల 29న ముస్లిం మహా గర్జన ఆదోనిలో నిర్వహిస్తున్నామని, ప్రతి ముస్లిం హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని పెద్ద మసీదు వెనుక వైపు ఉన్న మసూదియా ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ముస్లిం మహా గర్జన ఏర్పాట్లను సోమవారం డాక్టర్ మహబూబ్ బాషా, ఇతర సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మైదానంలో నిర్వహించే మహాసభకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తామని, ఎవరికి ఎలాంటి లోటు రాకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ మహా గర్జనపై కొంతమంది అనేక రకాలుగా వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని చెప్పారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధమూ లేకుండా ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. ఇది కేవలం ముస్లింల ఉనికి కోసం, ముస్లింల భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు ప్రకటించిన 118 మంది ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో కేవలం ఒక్కరి ముస్లింకు మాత్రమే అవకాశం ఇచ్చాయని, ఇది చాలా అన్యాయమని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లిం, మైనారిటీలకు అత్యధికంగా ఎమ్మెల్యే స్థానాలు, ఎంపీ స్థానాలు ఇచ్చిన వారికే ఎంఆర్‌పిఎఫ్ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ ముస్లిం మహాగర్జనకు ఆదోని డివిజన్‌లోని ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల నుంచి కౌతాళం, కోసిగి, హోళగుంద, మంత్రాలయం, ఆలూరు, ఆస్పరి ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ప్రదేశాన్ని పరిశీలిస్తున్న నిర్వాహకులు

## అంత్యక్రియలకు వెళ్తూ మినీ లారీ బోల్తా

**- 20 మందికి గాయాలు - తప్పిన పెను ప్రమాదం**

**ప్రజాశక్తి - హోళగుంద**

అంత్యక్రియలకు వెళ్తుండగా మినీ లారీ బోల్తా పడి 20 మందికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి... కర్ణాటక రాష్ట్రం కంప్లీ క్యాంపులో తమ బంధువు ఒకరు మృతి చెందగా సులువాయి గ్రామం నుంచి బంధువులంతా కలిసి ఒక మినీ వారిలో అంత్యక్రియలకు బయల్దేరారు. లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో 20 మందికి గాయాలయ్యాయి. అత్యవసర చికిత్స అవసరం ఉన్న క్షతగాత్రులను బళ్లారికి తరలించారు. కొంతమంది హోళగుంద ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. ప్రాణనష్టం ఏమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

## వర్గీకరణకు వ్యతిరేకంగా
## 3న మాలల సింహగర్జన

**- జై భీమ్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు రంగయ్య**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మార్చి 3న బాపట్లలో జరిగే మాలల సింహగర్జనకు వేలాదిగా తరలి రావాలని జై భీమ్ మాలమహానాడు రాష్ట్ర నాయకులు సి.రంగయ్య కోరారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవలే వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వాయిదా వేసిందని తెలిపారు. కేంద్రం అండదండలతో గతంలో వేసిన కమిషన్లు జడ్జిమెంట్లను పరిగణనలోకి తీసుకోకుండా అత్యున్నత న్యాయ స్థానం ఏకపక్షంగా వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలలో చైతన్యం తీసుకు రావడానికి మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు బాపట్లలో నిర్వహించే సింహ గర్జన సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు మాల మల్లేష్, పరమేష్ కోరారు. మందకృష్ణ మాదిగ కేంద్రం అండదండలతో సుప్రీంలో పోరాటం చేస్తే తమ మాలలు రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తున్నారని యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న, బలరాం, రాముడు తెలిపారు. రాజోలప్ప, నరసింహ, భాస్కర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రంగయ్య

**NAME CHANGE**

I, ISMAT FATIMA (Old Name) W/O MOULVI MALIK BASHA, R/of Flat No.102 PRAGATHI RESIDENCY-1, NEW KRISHNA NAGAR, KURNOOL, AP -518002. I have changed my name to ISMATH FATIMA (New Name)W/O MOULVI MALIK BASHA .

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM II ADDITIONAL DISTRICT JUDGE :: KURNOOL. AT ADONI.**
**M.V.O.P.No. 33/2022**

1. Shaik Mohammed Shareef
2. Smt. Shaik Reshma Begum. ...Petitioners

**- Versus –**

L. Sudhakar. ...Respondent

**To**
L.Sudhakar, S/o. Hanumanthu,
aged 33 yrs, R/o. Rampalli village,
Tuggali Mandal, Kurnool Dist, A.P.

Whereas above named petitioners filed a petition under Sec.163(A) or The Motor Vehicle Act. Read with Rule 514 of the Andhra Pradesh Motor Vehicles Rules of 1964 against the respondent for compensation in Lieu of the Accident that occurred you are hereby summoned to appear in this court in person of by a pleader duly instructed and able to answer all material questions relating to the said claim. On the day of 14/03/2024 at 10-30 A.M. on the Fore Noon.

Also take notice that in default of your filling an address for service before the day aforementioned, you are liable to have your defense struck out. Take notice that in default of your appearance on the day (and hour) before mentioned, the suit will be heard and determined in your absence.

**As per orders in I.A.No.121/2024.**
**Hearing Date: 14/03/2024.**

**S.MABU BASHA,** M.A.,LLB,
ADVOCATE FOR PETITIONERS,
ADONI.
CELL:8919424835.

**మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**ఐ.ఎ.నెం.183/2022 ఇన్ ఓ.యస్.నెం.348/2022**

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు ...అర్జీదారులు/వాదులు

**-వర్సెస్-**

కల్లూరు రమణమూర్తి. ...రెస్పాండెంట్లు/ప్రతివాది

**రెస్పాండెంటుకు / ప్రతివాదికి నోటీసులు**

కల్లూరు రమణమూర్తి తండ్రి కె.శ్యామ్‌రావు,
హిందు, ఇంటి.నెం.43/7, యస్.ఆర్.పేట, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-03-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:**

Vacant House plot bearing plot No.112C in Survey No.138 admeasuring 109.33Sq Yards or 984 Sq Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 20 feets. North - South:48 feets
Bounded on :
East : Open site.
West : 33 feets Road
North : Plot No.112 B.
South : Plot No.112 D

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**వాయిదా :11-03-2024**

**యం.డి.వి.జోగయ్యశర్మ,**
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

**మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**ఐ.ఎ.నెం.185/2022 ఇన్ ఓ.యస్.నెం.348/2022**

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

**-వర్సెస్-**

కల్లూరు రమణమూర్తి. ...రెస్పాండెంట్లు/ప్రతివాది

**రెస్పాండెంటుకు / ప్రతివాదికి నోటీసులు**

కల్లూరు రమణమూర్తి తండ్రి కె.శ్యామ్‌రావు,
హిందు, ఇంటి.నెం.43/7, యస్.ఆర్.పేట, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపై ఇంజక్షన్ కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-03-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:**

Vacant House plot bearing plot No.112C in Survey No.138 admeasuring 109.33Sq Yards or 984 Sq Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring:
East - West : 20 feets. North - South:48 feets
Bounded on :
East : Open site.
West : 33 feets Road
North : Plot No.112B.
South : Plot No.112D

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**వాయిదా :11-03-2024**

**యం.డి.వి.జోగయ్యశర్మ,**
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

**మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**ఓ.యస్.నెం.348/2022**

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...వాదులు

**-వర్సెస్-**

కల్లూరు రమణమూర్తి. ...ప్రతివాది

**ప్రతివాదికి దావా సమన్లు**

కల్లూరు రమణమూర్తి తండ్రి కె.శ్యామ్‌రావు,
హిందు, ఇంటి.నెం.43/7, యస్.ఆర్.పేట, కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థికి తమను వారసులుగా ప్రకటించమని కోరుతూ దావాదాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-03-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:**

Vacant House plot bearing plot No.112C in Survey No.138 admeasuring 109.33Sq Yards or 984 Sq Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with **Boundaries.**
Measuring :
East - West : 20 feets. North - South: 48 feets
Bounded on :
East : Open site.
West : 33 feets Road
North : Plot No.112 B.
South : Plot No.112 D

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**వాయిదా :11-03-2024**

**యం.డి.వి.జోగయ్యశర్మ,**
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

**మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**ఐ.ఎ.నెం.184/2022 ఇన్ ఓ.యస్.నెం.348/2022**

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...అర్జీదారులు/వాదులు

**-వర్సెస్-**

కల్లూరు రమణమూర్తి. ...రెస్పాండెంట్లు/ప్రతివాది

**రెస్పాండెంటుకు / ప్రతివాదికి నోటీసులు**

కల్లూరు రమణమూర్తి తండ్రి కె.శ్యామ్‌రావు,
హిందు, ఇంటి.నెం.43/7, యస్.ఆర్.పేట, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు దాఖలు ఆస్తిని కొలతలు వేయాలని కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-03-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:**

Vacant House plot bearing plot No.112C in Survey No.138 admeasuring 109.33Sq Yards or 984 Sq Feets. Plotted under L.P.No.431/85, situated at Indraprastha Nagar, Kallur village, & Mandal, Kurnool Dist.AP., is bounded with Boundaries.
Measuring: East - West : 20 feets. North - South:48 feets
Bounded on :
East : Open site. West : 33 feets Road
North : Plot No.112B. South : Plot No.112D

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**వాయిదా :11-03-2024**

**యం.డి.వి.జోగయ్యశర్మ,**
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024
5
నంద్యాల

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్

# టిడిపిలో అసంతృప్తి సెగలు

- రెబల్‌గా పోటీకి సిద్ధమవుతున్న సుబ్బారెడ్డి
- మనస్థాపంతో ప్రభాకర్ ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

**ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపిలో అసంతృప్తి సెగలు భగ్గుమంటున్నాయి. రెబల్‌గా పోటీ చేసేందుకు డోన్ టిడిపి ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి సిద్ధమవుతుండగా కోడుమూరు నియోజకవర్గ ఇంఛార్జి ఆకెపోగు ప్రభాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో ఒక్కొక్కటిగా టిడిపిలో అసంతృప్తులు బయటపడుతున్నాయి...**

టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఆళ్లగడ్డ టికెట్‌ను భూమా అఖిలప్రియకు, శ్రీశైలం టికెట్‌ను బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, కర్నూలు టికెట్‌ను టిజి.భరత్‌కు, పాణ్యం టికెట్‌ను గౌరు చరితారెడ్డికి, నంద్యాల టికెట్‌ను ఎన్ఎండి ఫరూక్‌కు కేటాయించారు. బనగానపల్లె టికెట్‌ను బిసి.జనార్ధన్ రెడ్డికి, డోన్ టికెట్‌ను కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి, పత్తికొండ టికెట్‌ను కెఇ.శ్యాంబాబుకు, కోడుమూరు టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. ఆళ్లగడ్డ, శ్రీశైలం, కర్నూలు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, పత్తికొండ టికెట్లను ఆయా నియోజకవర్గాల టిడిపి సమన్వయకర్తలకే కేటాయించారు. డోన్‌లో గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్యాపిలి మండలం జలదుర్గం బాదుడే బాదుడు సభలో ధర్మవరం సుబ్బారెడ్డిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించారు. ఆయనను గెలిపించాలని కోరారు. గత కొంత కాలంగా డోన్ నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించిన ధర్మవరం సుబ్బారెడ్డి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మూడు సంవత్సరాల క్రితమే టిడిపి అధినేత డోన్ అభ్యర్థిగా ధర్మారం సుబ్బారెడ్డి పేరును వేల మంది సమక్షంలో స్వయంగా ప్రకటించి నేడు మాట తప్పడంపై టిడిపి క్యాడర్ మండిపడుతోంది. మూడు సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడితే కూడా తమకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ సుబ్బారెడ్డి వర్గం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది. చంద్రబాబు నిర్ణయంపై స్పందించిన ధర్మారం సుబ్బారెడ్డి కార్యకర్తల అభీష్టం మేరకే తన భవిష్యత్ కార్యచరణ ఉంటుందంటూ ప్రకటించారు. అయితే మెజార్టీ కార్యకర్తలు స్వతంత్రంగానే బరిలో దిగి పోటీ చేయాలని ధర్మారం సుబ్బారెడ్డి పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికలకు అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్న సుబ్బారెడ్డి రెబల్ అభ్యర్థిగా బరిలో దిగి తన సత్తా చాటుకోవాలని సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మార్చి 1న నిర్వహించనున్న కార్యకర్తల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించనున్నట్లు ధర్మవరం సుబ్బారెడ్డి ప్రకటించారు. మరో వైపు కోడుమూరు టిడిపిలోనూ అసంతృప్తి సెగలు రగులుకున్నాయి. కోడుమూరు టిడిపి టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించడంతో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జీ ఆకెపోగు ప్రభాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కర్నూలులోని తన నివాసంలో ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్‌లోని తన అల్లుడి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన తనకు కాదని, కొత్తగా వచ్చిన వారికి టికెట్ కేటాయించడంతో ఆయన మనస్థాపానికి గురై ఆత్మహత్యకు యత్నించారు. ఆయన అనుచరుల్లోనూ తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది. తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఎమ్మిగనూరులో టిడిపిలో మంట రగులుతోంది. కర్నూలులో ఆదివారం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కుర్చీలు పైకి ఎత్తి నిరసన తెలిపారు. ఎమ్మిగనూరు టికెట్‌ను బివి.జయనాగేశ్వరరెడ్డికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇతరులకు కేటాయిస్తే ఊరుకునేది లేదని చెబుతున్నారు.

## హౌసింగ్ బిల్లు మంజూరైనా జమ కాలేదు

- సమస్యను పరిష్కరించాలని బాధితుడు జెసికి వినతి
- స్పందన విజ్ఞప్తులకు సత్వర పరిష్కార చర్యలు
- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

'నాకు 2023 సంవత్సరంలో హౌసింగ్ బిల్ మంజూరైనట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుంది. కానీ నా అకౌంట్‌లో బిల్లు అమౌంట్ జమ కాలేదు. నా సమస్యను పరిష్కరించి న్యాయం చేయండి' అంటూ బాధితుడు గడివేముల మండలం కొర్రపోలురు గ్రామ శ్రీనివాసులు స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించాడు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ ఎ.పద్మజ, ఇతర జిల్లా అధికారులు పాల్గొని జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇచ్చి అర్థమయ్యేలా అర్జీదారునికి వివరించాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోపే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు**

- 'సర్వే నంబర్ 35ఎలో నాకు 5.08 ఎకరాల పొలం ఉంది. ఇందుకు సంబంధించి డీ-నమూనా పట్టా పొందాను. ఆన్‌లైన్‌లో ఈ- పాస్ పుస్తకం రాలేదు. ఇప్పించగలరు' అని కోరుతూ ఆత్మకూరు మండలానికి చెందిన ఫిరోజ్ బాషా జెసికి దరఖాస్తు సమర్పించాడు.
- 'సర్వే నంబర్ 132/2లో 5 ఎకరాల భూమిని మ్యుటేషన్ చేయించుకొనేందుకు వెళ్తే ఎర్రర్ వస్తుంది. ఎనేబుల్ చేసి నా సమస్యను పరిష్కరించండి' అని మిడ్తూరు మండలం సుంకేసుల గ్రామ మహిళ గోపాలం సంజమ్మ జెసి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 176 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ జెసి ఆదేశాలు జారీ చేశారు.

## ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి : యుటిఎఫ్

**ప్రజాశక్తి నంద్యాల రూరల్**

ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి. ప్రసాద్, జె.సుధాకర్‌లు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్‌లెట్‌లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హామీలు ఇవ్వని పక్క రాష్ట్రాలు పాత పింఛన్ విధానం వైపు అడుగులు వేస్తుంటే హామీ ఇచ్చిన సిఎం జగన్ ఉద్యోగులను మోసగిస్తుండటం దుర్మార్గమన్నారు. ఓట్ ఫర్ ఓపీఎస్ బుక్ లెట్ ద్వారా సీపీఎస్, జీపీఎస్ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టాలను తెలియజేస్తూ పెద్దఎత్తున ప్రచారం నిర్వహించి ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్యవంతులను చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు పోస్ట్ కార్డు ద్వారా పాత పింఛను అమలు చేయుటకు హామీ ఇవ్వాలని, అలా హామీనిచ్చిన వారికే ఉద్యోగ ఉపాధ్యాయుల ఓటు అని ఇప్పటికే పోస్ట్ కార్డులు పంపించామన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు జాకీర్ హుస్సేన్ మట్లాడుతూ 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని ఎపి జెఎసి వాయిదా వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అరవింద్, ఖాశీం, రామకృష్ణుడు, మహానంది మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేఖర్, శంకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న నాయకులు

# డబ్ల్యుటిఒ ఒప్పందాలను రద్దు చేసుకోవాలి

- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి
- రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాల డిమాండ్
- నంద్యాలలో నిరసన.. ఆత్మకూరులో బైక్ ర్యాలీ

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డబ్ల్యూటీవో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె-కోవెలకుంట్ల జంక్షన్‌లో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు మార్కులు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఢిల్లీలో మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శాంతియుతంగా ఎక్కడికక్కడ రైతులు నిరసన తెలియజేస్తుంటే వారిపై లబ్బర్ బుల్లెట్లు, బాష్ప వాయువులు, నీటి పిరంగులను ఉపయోగించి ప్రాణాలను బలి తీసుకుంటుందని విమర్శించారు. డబ్ల్యూటీవోలో రైతులకు ఎలాంటి సంక్షేమం చేపట్టకూడదని ప్రపంచ బ్యాంకు షరతులను అమలు చేయడం కోసం ఒప్పందాలను చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. రైతులను వారి పొలాల్లోనే బానిసలుగా చేయాలని చూస్తే సహించేది లేదని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందుల గురి చేస్తే బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవనిః హెచ్చరించారు. కార్మికుల 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి నయా బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలని కోరారు. రైతులు చేసే పోరాటానికి కార్మికులు అండగా నిలబడుతున్నారని, రాబోయే కాలంలో ప్రజలు కూడా గమనించి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, సిఐటియు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, వెంకట లింగం రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ :** రైతులు పండించే పంటలకు ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ రంగ సంస్కరణలు నిలిపివేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరావు, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ రైతు, వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆత్మకూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు, కౌలు, వ్యకాసం, కార్మిక సంఘాల నాయకులు రజాక్, రామ్ నాయక్, రణధీర్, సామన్న, స్వాములు, ఏసేపు, మాబాషా, ఇస్మాయిల్, శివకుమార్, కిరణ్, రవి, కార్మికులు పాల్గొన్నారు.

నంద్యాలలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు ఎ.రాజశేఖర్

ఆత్మకూరు : బైకు ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతున్న నాయకులు వి.ఏసురత్నం

వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు

## టిటిడి సహకారంతో ఆలయ పునర్నిర్మాణం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**ప్రజాశక్తి - బనగానపల్లె :** పట్టణంలోని కొండపేటలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్నిటిటిడి సహకారంతో రూ. 6 కోట్లతో పునర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలయం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు భూమి పూజ చేశారు. అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రాల మధ్య భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో అతి పురాతనమైన వెంకటేశ్వర దేవస్థానం శిథిలావస్థకు చేరుకోవడంతో నాటి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సహకారంతో పునర్నిర్మాణం కోసం రూ. 6 కోట్లు నిధులు మంజూరయినట్లు చెప్పారు. పట్టణ ప్రజలు, దాతల సహాయ సహకారాలతో కార్పస్-పాండ్ చెల్లించి మొదటి దశలో రూ. 2 కోట్ల పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు గాధం శెట్టి డాక్టర్ రవికుమార్, ఆలయ ఈవో ఏరాశి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ గీత, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవెనమ్మ, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు, సమరత సేవ సమితి జిల్లా అధ్యక్షుడు లాయర్ మాధవరెడ్డి, అశ్వర్థ రెడ్డి, నూకల వెంకట సుబ్బయ్య నూకల విజయ్ కుమార్, కాపులపల్లె బాల తిమ్మారెడ్డి, పసుపల సుబ్బ సత్య సుబ్రమణ్యం, శ్రీరామ సత్యనారాయణ,నల్లగట్ల వెంకటేశ్వర్లు,టీవీ గోపాల్, ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, వార్డ్ మెంబర్ కుమ్మరి సురేష్, పొలురు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 28న రైతు ఖాతాల్లో సున్నా వడ్డీ జమ

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ :** ఈ నెల 28న రైతుల ఖాతాల్లో సున్నా వడ్డీ జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 2021-22 రబీలో 25,029 మంది రైతులకు రూ. 4 కోట్ల 26 లక్షల 30 వేలు, 2022-23 ఖరీఫ్ రైతులు 29,347 మందికి రూ. 6 కోట్ల 82 లక్షల 29 వేలు సున్నా వడ్డీ కింద రైతుల ఖాతాల్లో జమ కానుంది.

## మద్య నిషేధంపై మాటతప్పిన జగన్ : మాజీ ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - బనగానపల్లె**

మద్య నిషేధం చేసిన తర్వాతనే ఓట్లు అడుగుతానన్న జగన్ మాట తప్పి మడమ తిప్పారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ రెడ్డి మద్య నిషేధం చేస్తానని నమ్మించి ప్రజలను దారుణంగా మోసం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మద్యం రేట్లను మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్వారా అక్రమంగా లక్ష కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారని విమర్శించారు. రాష్ట్రంలో నాశిరకం మద్యం తాగి దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారని తెలిపారు. 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారని, డిజిటల్ పేమెంట్స్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. జగన్ రెడ్డి అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాసిరకం మద్యం పోవాలంటే, మహిళల మాంగళ్యాలు మంట కలవకూడదంటే టిడిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నుకోవాలని ప్రజలను కోరారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

కొత్తపల్లి మండలం సంగమేశ్వరం ఆలయం వద్ద సోమవారం సాయంత్రం సూర్యాస్త సమయంలో ప్రకృతి ప్రేమికులను అలరించిన ప్రకృతి అందాలు

- ఫొటో సేకరణ : ప్రజాశక్తి - కొత్తపల్లి విలేకరి.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

విద్యార్థులు బాగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని అనంత విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అనంత రామసుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని అనంత విద్యాసంస్థలలో సోమవారం జూనియర్ ఇంటర్, డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులు సీనియర్ విద్యార్థినీ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి. బాగా రాసి మంచి మార్కులు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అనంత రామసుబ్బారెడ్డి

## 31,131 మంది కొత్త యువ ఓటర్లు

- మొదటి సారిగా ఓటు వినియోగించుకోనున్న యువత

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ :** రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నంద్యాల జిల్లాలో మొదటిసారిగా 31,131 మంది యువత ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఏడాది 18-19 సంవత్సరాలు నిండిన వారు 31,131 మంది యువత కొత్తగా ఓటర్‌గా నమోదు చేసుకుని ఓటు హక్కు పొందారు. మొదటి సారిగా ఓటు వేయబోతున్నారు. అలాగే నంద్యాల జిల్లాలో మొత్తం 13 లక్షల 73 వేల 068 మంది ఓటర్లు ఉన్నారు. స్త్రీలు 6,99,127 మంది, పురుషులు 6,73,683 మంది ఓటర్లు ఉన్నారు. ట్రాన్‌జెండర్స్ 258 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలే అధికంగా 25,444 మంది ఉన్నారు.

## మూడో రోజు పారువేట ఉత్సవాలు

**ప్రజాశక్తి - రుద్రవరం :** అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలు మండల కేంద్రం రుద్రవరంలో మూడో రోజు సోమవారం కొనసాగాయి. గ్రామంలోని పలు తెలుపులపై కొలువుదీరిన ఉత్సవమూర్తులను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పుట్టాలమ్మ క్షేత్రం ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, సతీ సమేతంగా సత్యనారాయణ స్వామి ఆలయం తెలుపు దగ్గర కొలువుదీరిన ఉత్సవమూర్తులకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవ మూర్తులకు పూజలు చేస్తున్న పుట్టాలమ్మ క్షేత్రం ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకుడు గంగిశెట్టి తిమ్మయ్య దంపతులు

# చంద్రబాబు నాయుడుతోనే బిసిల అభివృద్ధి

- వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలి - జయహో బిసి కార్యక్రమంలో పలువురు వక్తలు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

రాష్ట్రంలో బిసిల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న టిడిపి జిల్లా కార్యాలయం ప్రాంగణంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, బనగానపల్లె నియోజకవర్గాల టిడిపి అభ్యర్థులు ఎన్ఎండి ఫరూక్, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరిత, బిసి జనార్ధన్ రెడ్డి, బిసి రాష్ట్ర నాయకులు నాగేశ్వర రావు యాదవ్, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏడు మందిలో 6 మందికి కేటాయించిన జిల్లా నంద్యాల ఒక్కటేనన్నారు. ప్రతి అభ్యర్థిని గెలిపించి చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇవ్వాలన్నారు. జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. రాష్టంలో పరిశ్రమలు పెట్టాలంటే రాజధాని ఏదని అడుగుతున్నారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు సిఎం కావాలన్నారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదన్నారు. మాండ్ర శివానంద రెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాం లోనే బిసిలకు రాజకీయంగా, సామజికంగా రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థులుగా తాము ఉండటానికి కారణం బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులేనన్నారు. టిడిపికి వెన్నుముక బిసిలని, అందరం కలిసి పార్టీని గెలిపించుకుందామన్నారు. బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు గుర్తింపు తెచ్చింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సాధికార సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి కార్యక్రమం వేదికపై అభివాదం తెలుపుతున్న టిడిపి నేతలు

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

## 9న జాతీయ లోక్ అదాలత్

**- విజయవంతం చేయండి : సీనియర్ సివిల్ జడ్జి**

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు పోలీస్ అధికారుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ పరిధిలో ఉన్న చెక్ బౌన్స్ కేసులు పది లీటర్ల లోపు సారా కేసులు రాజీక దగ్గ కేసులు క్రిమినల్ కేసులను ఇప్పటినుండే గుర్తించాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి కేసులను ఇరుపక్షాల వారు రాజీ అయ్యేవిధంగా వివరించాలని అలాంటి కేసులను మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాల త్కు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మీ నారాయణ, నాగభూషణం, ఎస్ఐలు పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భూమా

## ఆవుల కృష్ణయ్య యాదవ్ మృతికి భూమా సంతాపం

**ప్రజాశక్తి - చాగలమర్రి**

చాగలమర్రి పట్టణానికి చెందిన బిసి సంఘం గౌరవ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య యాదవ్ (75) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, సంతా పం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,టిడిపి నాయకులు రామసుబ్బయ్య యాదవ్,కొలిమి హుసేన్‌వళి, షరీఫ్, సల్లా నాగరాజు, అబ్దుల్లా, భాస్కర్‌రెడ్డి, జెట్టి నాగరాజు, అజీం, కరిముల్లా,గఫార్,బషీర్,బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పంటలకు నీరు విడుదల చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే బుడ్డా**

సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్**

రైతులు వేసుకున్న పంటలను కాపాడే బాధ్యత అందరిపై ఉంటుందని ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేయించాలని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సంత జుటూరు పికప్ ఆనకట్ట వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 క్యూసెక్‌ల నీటిని కేసీ కెనాల్ ద్వారా నంద్యాల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తీసుకుని వెళుతున్నాడం జరుగుతుందని అయితే పశువుల తాగునీటి కోసం అరకురా రైతుల సాగుచేసిన మెట్ట పంటలు పంటలు ఇతర పంటలను కాపాడుకునేం దుకు రైతులకు కొంత నీటిని విడుదల చేయాలని అధికారులను కోరారు. పంటలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బి మల్లేశ్వర్ రెడ్డి, ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, పల్సాని మహేశ్వర్ రెడ్డి, కొణిదెల సాయిబాబా రెడ్డి, బండి ఆత్మకూర్ సంత జూటూర్ పరమటూరు రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఆనంది భాయ్ జోషి సేవలు చిరస్మరణీయం

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

మహిళా వైద్యురాలు ఆనంది బాయి జోషి సేవలు చిరస్మరణీయమని డోన్ నియోజకవర్గ సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ అన్నారు. బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల నందు మెడికల్ సూపర్డెంట్ అధ్యక్షతన ఆనంది భాయ్ జోషి వర్ధంతి సభను నిర్వహించారు. అనం తరం మెడికల్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనంది భాయ్ జోషి పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు అని వారు కొనియాడారు. వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్క వైద్యులు మెడికల్ సిబ్బంది డాక్టర్ ఆనంది భాయ్ ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవలు చేయాలని అన్నారు.

## 40 కుటుంబాలు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్**

మండలంలోని కడమల కాల్వ గ్రామానికి చెందిన వైసిపి వర్గీయులు 40 కుటుంబాల నేతలు సోమవారం టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం చేరారు. కడమల కాల్వ గ్రామ టిడిపి నాయకులు మద్దిగారి బలరాముడు, మధు, గోపాల్, గతంలో సర్పంచిగా పోటీ చేసిన కల్పాటి హరిప్రియ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎలాంటి సమస్య ఉన్న తనకు ఫోన్ చేసి రావాలని ఎవ్వరికి భయపడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు సిద్దయ్య, కంచర్ల చిన్న లింగారెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, పెట్రోల్ బంక్ కృష్ణారెడ్డి, సింగవరం కలాం బాష, జాకీర్ ఖాన్, వెంకటాపురం శ్రీనివాసులు, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఎలగల రామచంద్రుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న కడమల కాలువ గ్రామం ప్రజలు

## పార్టీలో చేరిన వారికి సమచితస్థానం

**- భూమా అఖిల ప్రియ**

**- 50 కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలో చేరిక**

**ప్రజాశక్తి - చాగలమర్రి**

మాపై నమ్మకం ఉంచి వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ వారికి అండగా ఉంటామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు. సోమవారం స్థానిక కూలూరు రాస్తాలో మాజీ సర్పంచ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ బాష, నాల్లవ ఎంపీటీసీ ఇంచార్జ్ జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌ల సమక్షంలో కూలురు రస్తా కాలనీకి చెందిన మాబు పీరా మహబూబ్ బాషా దస్తగి నూరుల్లా, దూదేకుల షరీఫ్, ముల్లా మహబూబ్బాషా, షేక్ నబి రసూల్, జిగి గారి మహబూబ్ బాషా, షేక్ షావుద్దీన్, బికారి, అభిబ్బాషా, గొడిగ నూరు దస్తగిరి, షేక్ మా బు,బొల్లవరం మహబూబ్ షరీఫ్‌లతోపాటు మరో 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. వీరందరికీ భూమా అఖిల ప్రియ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు విసుగు చెందే వీడి తమ వద్దకు వస్తున్నారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టిడిపి మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వలి కొలిమి మా బు షరీఫ్, ముల్లా అజీమ్ ముల్లా గఫార్ మహబూలాల్, భారీ చామల్ బాష, హనీఫ్, ఖలీల్, నాగూర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**ప్రజాశక్తి- శ్రీశైలం**

ఉపముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఇఒ పెద్ది రాజు

మార్చి 1 నుండి 11వ తేదీ వరకు శ్రీశైలం క్షేత్రంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పలువురు ప్రముఖులను శ్రీశైలం దేవస్థానం ఇఒ పెద్దిరాజు సహాయ కార్యనిర్వహణాధికారి హరిదాసు అర్చకులు వేద పండితులు కలిసి ఆహ్వానించారు. ఈమేరకు సోమవారం నాడు ఉప ముఖ్యమంత్రి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను కలిసి ఆహ్వానించారు. జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు, నంద్యాల పార్లమెంటరీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీరారెడ్డిలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసి ఆహ్వానించారు.

## ఆరోగ్యశ్రీ అందరికీ ఉండాలి

**- అడిషనల్ డిఎంహెచ్ఒ**

**ప్రజాశక్తి - కొత్తపల్లి**

సమాచారం తెలుసుకుంటున్న అడిషనల్ డీఎంహెచ్వో

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ వరమని ఆరోగ్యశ్రీ కార్డు అందరికీ ఉండేలా అధికారులు చూడాలని అడిషనల్ డిఎంహెచ్వో కాంతారావు నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల పరిధిలో జరుగుతున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని పరిశీలించారు. అనం తరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ప్రతి కుటుం బానికి సంవత్సరానికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించింది అన్నారు. పేద ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ కార్డు వరం లాంటిదని గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వాడికి ఆరోగ్యశ్రీ కార్డు తప్పనిసరిగా ఉండే విధంగా సంబంధిత వైద్యాధికారులు చూసుకోవాలని తెలి పారు. పేద ప్రజలు అనారోగ్యాల బారిన పడితే చిన్న రోగం మొదలుకొని పెద్ద రోగం వరకు కార్పొరేట్ వైద్యశాలలోనైనా వైద్యం చేయించుకునేందుకు మంచి అవకాశం అన్నారు. 890 ఆరోగ్యశ్రీ కార్డులకు గాను ఇప్పటికే 530 కార్డులు పంపిణీ జరిగిందన్నారు. అలాగే ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంలో భాగంగా గర్భవతుల రూ.5000 కోసం పెండింగ్‌లోని ఆన్లైన్ వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బందికి పిలుపు నిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వైద్యాధికారి దీపా నాగవేణి బాలకృష్ణ వైద్య సిబ్బంది ఉన్నారు.

## 7 నుండి యాగంటిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**ప్రజాశక్తి - బనగానపల్లె**

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న చైర్మన్, ఈవో

మార్చి 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు యాగంటి ఉమామహేశ్వర స్వామి కళ్యాణ, రథ, వసంతోత్సవ, తెప్పోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో యాగంటి ఉమామహేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కాటసాని రామిరెడ్డికి, అవుకు మండలం కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డికి యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని దేవదాయ శాఖ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ల ఊట ధ్వంసం

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

ఆత్మకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మి నారాయణ, సిబ్బందితో కలిసి మండలంలోని నల్లమల్ల ఫారెస్ట్‌లో ఉన్న సిద్దాపురం గ్రామంలో 1000 లీటర్ల ఫర్మెంటెడ్ వాష్ (బెల్లం ఊట)ను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొన్నారు. నిర్వహకుడు పోలీస్ వారిని చూసి పారిపోయాడు. ఈ విధమైన నాటు సారాయి బట్టీల ఏర్పాటు చేసి, చట్ట వ్యతిరేక చర్య లకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకుం టామని ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ హెచ్చరించారు.

బెల్ల ఊట ధ్వంశం చేస్తున్నా పోలీసులు

## క్రీడా దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి - పగిడ్యాల**

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ క్రీడాకారులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి జక్కుల చంద్రశేఖర్ సోమవారం ప్ర ధా నో పా ధ్యా యు లు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. క్రీడలపై మక్కువ ఉన్నవారు క్రీడాకారులను వివిధ రకాలుగా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. 2008-2009 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి చంద్రశేఖర్ పాఠశాల అభివృద్ధి కోసం క్రీడాకారుల కోసం పంపిణీ చేయడం కృషి చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. చంద్రశేఖర్ తండ్రి జక్కుల ప్రసాద్ జ్ఞాపకార్థం క్రీడా దుస్తులు పంపిణీ చేశా రన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ మియ్య, సుదర్శన్ రెడ్డి, క్రీడా శ్రీ తోకల పీతాంబ రెడ్డి, కోచ్ శివ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లిలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**ప్రజాశక్తి - అవుకు**

పూజలు నిర్వహిస్తున్న యువ నేత చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

అవుకు మండలం మెట్టుపల్లె గ్రామంలో చౌడమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట వేడు కలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండలాధ్యక్షుడు చెల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, సహకార సంఘం సొసైటీ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రారెడ్డి, పోతుల శ్రీనివాస్ రెడ్డి, గుడ్లసింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, గ్రామ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు మానుకోవాలి

**సర్పంచి రవి యాదవ్**

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

మాట్లాడుతున్న బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్

మండలంలోని బిజినవేముల గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకంలో అవినీతి జరిగిందన్న అసత్య ప్రచారాలు మానుకోవాలని బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్ అన్నారు. ఆయన సోమవారం విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ... కొంతమంది కావాలనే పత్రికా విలేకరులకు తప్పుడు సమాచా రంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. జల్ జీవన్ మిషన్ పథకంలో అవినీతి జరిగిందని ప్రచారం చేస్తున్నారని, గ్రామంలో ప్రతి ఇంటికి నీరు అందించేందుకు జల్జీవన్ పథకంలో రూ. 37లక్షలు నిధులు మంజూరు కాగా.. వాటిలో రూ 3.90 లక్షలు బిల్ అయిందని మిగతా రూ 6 లక్షలు జిఎస్టి కట్ అయిందన్నారు. సుమారు 6 కిలోమీటర్ల దూరం నుంచి పైపులైన్ ద్వారా గ్రామంలోకి నీరు తెచ్చామన్నారు. గత ప్రభుత్వంలో మా గ్రామం నందు నీటి కోసం పడిగాపులు కాస్తూ గుంపులుగుంపులుగా ఇబ్బందులు పడేవారని నేడు అలాంటి పరిస్థితులు ఏమీ లేకుండా ఇంటింటికి నీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టామన్నారు. ఎక్కడ ఏ టువంటి అవినీతి జరగలేదని అన్నారు. నిజ నిజాలు తెలియకుండా తప్పుడు ప్రచారాలు చేయడం సమంజసం కాదన్నారు. గ్రామ అభివృద్ధి నా ధ్యేయమని అన్నారు.

## ప్రముఖ ధార్మిక కేంద్రంగా మహానంది పుణ్యక్షేత్రం

**- కంచి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి**

**ప్రజాశక్తి - మహానంది**

రాయలసీమలో ధార్మిక అవసరాన్ని తీర్చే కేంద్రంగా మహానంది పుణ్యక్షేత్రం విరాజిల్లుతుందని కంచి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి పేర్కొన్నారు. సోమవారం మహానంది పుణ్యక్షేత్రంలో కంచి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి మహానందీశ్వర స్వామి వారికి విశేష అభిషేకం, శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన, కోదండ రామ స్వాముల వారికి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం క్షేత్రంలో దాతల సహకారంతో సుమారు 30 లక్షల వ్యయంతో స్వామివారి కల్యాణోత్సవానికి నిశ్చితార్థ మండపం నిర్మాణానికి పీఠాధిపతులు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కంచి పీఠం విద్య, వేదం, వైద్యం కోసం సేవలు నిర్వహిస్తుందని అన్నారు. మహానంది పుణ్యక్షేత్రంలో నిర్వహించ బోయే శిఖర ప్రతిష్ట తేదీని త్వరలో నిర్ణయిస్తామని తెలిపారు. మహానంది పుణ్యక్షేత్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. హైదరాబాదులో నూతన విజ్ఞానం, సంస్కృతి అందే విధంగా పాఠశాలలు ఏర్పాటు చేయబోతున్నమన్నారు. ఒంగోలు పక్కన 31 ఎకరాలలో సీబీఎస్ఈ స్కూల్ సంస్కృతి విద్య విజ్ఞాన కేంద్రంను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అనంతరం మహానంది పుణ్యక్షేత్రంలో మార్చి 6 నుండి జరగబోవు శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను పీఠాధిపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానానికి విరాళాలు

**ప్రజాశక్తి - శ్రీశైలం**

శ్రీశైల దేవస్థానం ఏర్పాటు చేసిన పలు పథకాలకు సోమవారం పలువురు విరాళాలు అంద జేశారు. గోవుల కోసం ఏర్పాటు చేసిన గో సంరక్షణ పథకానికి రూ. 1,00,116లను విరాళంగా గుంటూరుకు చెందిన అన్నపరెడ్డి శేషిరెడ్డి, విరాళాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేశారు. అదేవిధంగా భక్తుల కోసం ఏర్పాటుచేసిన శాశ్వత అన్నప్రసాద పథకానికి రూ. 2,02,232/- లను విరాళం కడప నివాసి అయిన చిలకంపల్లె రామ సుబ్బారెడ్డి, విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు, శాశ్వత అన్నప్రసాద పథకానికి రూ. 1,01,116/- లను విరాళంను డోన్‌కు చెందిన కె. కేశవరెడ్డి విరాళాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్‌కు అందజేశారు. ఈ విధంగా విరాళాలు రూ.4,03,464 లు విడివిడిగా అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## బుగ్గన వెంటే మేము : జడ్పిటిసి

**ప్రజాశక్తి -ప్యాపిలి**

వైసీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీరామారెడ్డి

మేమంతా బుగ్గన వెంటే ఉంటామని ఎటువంటి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదని జెడ్పిటిసి శ్రీరాంరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి అన్నారు. వారు వైసీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కొంతమంది వైసీపీ నాయకులు టిడిపిలోకి వెళ్తారనే ప్రచారం సాగుతుంది. గత నెల నుంచి మేము కొద్ది మంది పార్టీలో మారతారని దుష్ప్రచారం జరుగుతో ందని దానిలో ఎటువంటి వాస్తవం లేదన్నారు. గతంలో వారు కాంగ్రెస్‌లో వున్నప్పుడు వారితో ఉండేవాళ్ళం తర్వాత వాళ్ళు టీడీపీ లోకి వెళ్ళిపో యారు. మేము వైసీపీ పార్టీలోకి రావడం జరిగింద న్నారు. మంత్రి బుగ్గన డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసారని అంతకంటే మాకు ఇంకేమి కావలన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో డోన్ నియోజకవర్గంలో బుగ్గనరాజేంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. డోన్‌కు సూర్య ప్రకాష్ రెడ్డి వచ్చిన చంద్రబాబు నాయుడు వచ్చిన చివరకు గెలిచేది మా బుగ్గనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, అలేబాద్ బాలయ్య, జంగం చంద్రయ్య, కొండయ్య, సోమశేఖర్, బోరెడ్డి రాము, సిద్ధనగట్టు చంద్రశేఖర్ రెడ్డి,రాజమురళి, ఎర్రిస్వామి, రామాంజి, పర్వతం మధు తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఇరిగెల

## వీరభద్ర స్వామికి ఇరిగెల పూజలు

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయ ప్రతిష్ట సందర్భంగా జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల సుధాకర్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు కోట కందుకూరు గ్రామానికి చేరుకోగానే జనసేన నాయకులు, కార్యక ర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్ద వారికి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. గ్రామ నాయకులు ఆళ్ల నడిపి వెంకటసుబ్బయ్య (బుజ్జి), శంకర్, దస్తగిరి, హుస్సేనయ్యతోపాటు మిద్దె రాంపుల్లయ్య పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలను ఐటిడిఎ పిఒ తనిఖీ

**ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్**

శ్రీశైలం సమీకత గిరిజనాభివధి సంస్థ ఐటిడిఎ పిఒ బి. రవీంద్ర రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఏ. (పి.టి.జి. చెంచు), శ్రీశైలం,( సుండిపెంట)నంద్యాల్ జిల్లా బండి ఆత్మకూర్ మండలం లోని జి.లింగాపురం సబ్ సెంటర్ నారయణ పురం ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. జి.లింగాపురం నందు రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా మైంటైన్ చేయడం లేదని గ్రహించి మెడికల్ ఆఫీసర్స్, మెడికల్ సిబ్బందికి తాఖీదులు జారి జేశారు. అలాగే నంద్యాల్ జిల్లా ప్రతి పిహెచ్‌సి పరిధిలో ఉన్న చెంచు గూడేలలో యుద్ధ ప్రాతిపదికన మెడికల్ క్యాంప్లు జరిపి సికెల్ సెల్ అనీమియా టెస్ట్ లు చేసి వారిలో రక్తహీనత, దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించాలన్నారు. ప్రతి చెంచు గూడేములోని చెంచు ప్రజలకు అందరికి ఆరోగ్యశ్రీ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ అందేలా చూడాలని, చెంచుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జి.లింగా పురం, నారయణ పురం ప్రైమరీ హెల్త్ సెంటర్ల మెడి కల్ అధికారులకు సూచించారు. అలాగే చెంచుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం గాని, ఏ మాత్రం అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఐ.టి.డి.ఏ. ఇంచార్జ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ కే.జి.నాయక్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్న పిఒ

## పాస్టర్లకు ప్రభుత్వం చేయూత

**శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి**

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

పాస్టర్లకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం స్థాయి పాస్టర్లు, సేవకుల సదస్సును సోమవారం పట్టణంలోని కె.వి.ఆర్ గార్డెన్ నందు నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, వైసిపి నందికొట్కూరు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ధార సుధీర్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్ జయ కాంత్, దైవ సేవకులు ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజక వర్గం అధ్యక్షులు ప్రభుదాస్, యోహాన్, ఇమ్మాను యేల్, సత్యాలు దానమయ్య, రాజేష్, వినయ్, దేవ భూషణం, జయ సూర్య, ప్రసాద్, ఇసాక్, వైస్ చైర్మన్ ప్రశాంతి కౌన్సిలర్లు చినరాజు రామకష్ణ మార్కెట్ రాజు నాయక్ అబుపక్కర్ జబ్బర్ పుల్యాల నాగిరెడ్డి అబ్దుల్లా రజిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి

## మద్యం నిషేధంపై మాట తప్పిన జగన్

**- శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

**ప్రజాశక్తి - ఆత్మకూరు**

అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపానం నిషేధం చేస్తామని చెప్పిన సిఎం జగన్ మాట తప్పారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి రావటమే లక్ష్యంగా 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఇవ్వని హామీ లేదు.. చెప్పని అబద్ధం లేదన్నారు. ప్రభుత్వమే మద్యం దుఖాలను నిర్వహిస్తూ.. నాసిరకం మద్యం విక్రయిస్తూ.. అలాగే గంజాయి, డ్రగ్స్‌లకు యువత అలవాటు పడి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని పేర్కొన్నారు.

## నీటి కోసం .. విద్యార్థుల పాట్లు

**ప్రజాశక్తి - చాగలమర్రి**

పాఠశాల బయట కుళాయిల వద్ద విద్యార్థుల పాట్లు

మండలంలోని ముత్యాలపాడు ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నీటి కోసం పాటు పడు తున్నారు. మధ్యాహ్నం భోజనం సమయంలో తాగేం దుకు నీరు సరిగా రాకపోవడంతో పాఠశాల బయట రహదారిపై వచ్చి కుళాయిల వద్ద ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనం, తాగునీటి విషయంలో ఉపాధ్యా యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి జేఏసీ సంఘం నాయకులు ఇండ్ల జయరాజు తెలిపారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.